# వందేమాతరం గీతం 150 సంవత్సరాలు.. ఆర్టీవో టీవీ నాగలక్ష్మి



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వారి కార్యాలయం లో ఆర్టీవోటీవీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో వందేమాతర గీతం రూపుదిద్దుకొని 150 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయంలో వందేమాతర గీతం ఆలపించడం శుక్రవారం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టీవో టీవీఎన్ లక్ష్మీ మాట్లాడుతూ ఈ గీతం మొదట 1875 నవంబర్ 7న స్వతంత్రంగా రాయబడిందని, తరువాత 1882లో బంకించంద్ర చటర్జీ రచించిన ప్రసిద్ధ బెంగాలి నవల “ఆనందమఠం” లో భాగంగా ప్రకటించబడిందని, భారత స్వాతంత్ర సంగ్రామంలో ఈ పాట దేశభక్తులకు రణన్నినాదంగా గొప్ప స్ఫూర్తినిచ్చే కేంద్రంగా నిలిచిందని, అదేవిధంగా 1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ గీతాన్ని మొదటిసారిగా ఆలపించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎం వి ఐ జే అనిల్ కుమార్ మాట్లాడుతూ క్లుప్తంగా చెప్పాలంటే వందేమాతరం కేవలం ఒక పాట కాదు అది భారత స్వాతంత్రాన్ని సాధించడంలో ప్రజలను ఏకతాటిపై నడిపించిన ఓ శక్తివంతమైన నినాదం అని తెలియజేశారు. బ్రిటిష్ పాలనలో, ఈ పాట ప్రతిఘటన స్ఫూర్తిని మేల్కొల్పడంలో కీలక పాత్ర పోషించింది. వందేమాతరం ఉచ్చారణ లెక్కలేనన్ని భారతీయుల హృదయాలను కదిలించింది, లక్షలాది మంది దేశ స్వాతంత్ర్య పోరాటంలో చేరడానికి వేలాది మంది తమ ప్రాణాలను త్యాగం చేయడానికి ప్రేరణనిచ్చిందన్నారు. ఈ గీతం రచనకు 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఈరోజు దేశవ్యాప్తంగా ఈ గీతాన్ని అందరూ ఆలపించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది ,గౌతమీ స్కూల్ విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేఇంటూరిని కలిసి న యూనియన్ నాయకులు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణం లోని మొబైల్ షాపులు యునియన్ నాయకులు, ఆ సంస్థ సభ్యులు బిఎస్ఎన్ఎల్ షాపుల వ్యాపారులు ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావుని శుక్రవారం కలిశారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఆయనకు వినతిపత్రంను అందజేశారు. బిఎస్ఎన్ఎల్ షాపింగ్ కాంప్లెక్స్ లో మొత్తం 10 షాపులు ఉండగా అందులో నాలుగు షాపులు మొబైల్ షాపులు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అయితే గత మూడు రోజుల క్రితం మున్సిపల్ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ కు తాళం వేయడంతో మొబైల్ షాపుల తోపాటు మిగిలిన షాపుల వారంతా రోడ్డున పడ్డారని ఆయనఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల అద్దెలు సక్రమంగా చెల్లిస్తున్నామని చెప్పారు. అంతేగాక అడ్వాన్సు కింద మూడు నుండి ఐదు లక్షల రూపాయలు వరకు వైసిపి నాయకుడు షేక్ రఫీకి ఇచ్చామని ఆయనకు తెలిపారు. షాపులు మూసి వేయడంతో తమ పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే వద్ద వాపోయారు. స్పందించిన ఆయన ఈ విషయంపై బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల స్థలాలు బిల్డింగ్ లలో వ్యాపారాలు చేసుకోవాలను కునే వారు అన్నీ జాగ్రత్తలు ముందుగా తీసుకోవాలని సూచించారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ సమయంలోనే సంభందిత వ్యక్తులు ఇష్టానుసారం వ్యవహరించి నిర్మాణం చేపట్టారని చెప్పారు. బిఎస్ఎన్ఎల్ వారికి ఆ లీజుదారుడుకు ఒప్పందం ప్రకారం కాకుండా నిభందనలు అతిక్రమించడంతో వారిద్దరి మధ్య విభేదాలు, సమస్యలు వచ్చాయని తెలిపారు. వీలైనంత వరకు పరిష్కారం చూపుతానని మీకు న్యాయం జరిగే విధంగా చేస్తానని షాపుల వారికి భరోసా ఇచ్చారు.

# జనం కోసమే ఈ ఉద్యమం,జగన్ తో కలిసి పోరాడుదాం

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ...ప్రకాశం జిల్లా.....** వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్, మెడికల్ కాలేజీ భవనాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నవంబర్ 12 తేదీన వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు , ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమం ప్రజల కోసమని, అందుకే జనమంతా ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పిలుపునిచ్చారు. ఈ ప్రైవేటీకరణను అడ్డుకోకపోతే వైద్యంను పేద ప్రజలు డబ్బులు వెదజల్లి పొందాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందాలంటే మెడికల్ కాలేజీ భవనాల ప్రైవేటీకరణను అడ్డుకోవాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అన్నా రాంబాబు ఆధ్వర్యంలో చేస్తున్న ఈ పోరాటం వైసీపీ కోసం కాదని పేద ప్రజల కోసం మరియు భావి తరాల కోసమన్నది రాష్ట్ర ప్రజలు మరవకూడదని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబ సభ్యుడు ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పిలుపునిచ్చారు. నాడు వైసీపీ హయాంలో ప్రజలకోసం



విద్య, వైద్యం ఉచితం చేసేదిశగా అడుగులేస్తే, నేడు టీడీపీ కూటమి సర్కార్ హయ...

# సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన.. అంచూరి వెంకట్ రెడ్డి (టిడిపి మండల ఉపాధ్యక్షుడు)









**పామూరు, నవంబర్ 7, క్రైం కౌంటర్** పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా మాకినేని శ్రీనివాసరావు ఇటీవల భాద్యతలు చేపట్టిన సందర్భంగా పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు అంచూరి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పామూరు మండలంలోని ట్రాఫిక్ సమస్యలను సిఐ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో 273వ బూత్ ఇంచార్జి పాలపర్తి రాము, మలపాటి వెంకటేశ్వర్ రెడ్డి , షైక్ హాజరాత్,గంధం హరిబాబు, కొండూరు చిన్న పుల్లయ్య, నెలపాటి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతికి మరో శుభవార్త.. అసలు విషయమిదే..

అమరావతి, నవంబరు7 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి కి మరో రూ. 7,500 కోట్ల రుణం మంజూరైంది. సీఆర్డీఏకి రూ. 7,500 కోట్ల రుణం మంజూరు చేసింది నాబార్డు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఇవాళ(శుక్రవారం) సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుకు రుణ మంజూరు పత్రం అందజేశారు నాబార్డు అధికారులు. రాజధాని అమరావతి అభివృద్ధి పనులకి ఇప్పటికే సీఆర్డీఏ రూ.26 వేల కోట్ల మేర రుణం తీసుకుంది. ఈ నేపథ్యంలో సీఆర్డీఏకు నిధులు సమకూర్చేందుకు అంతర్జాతీయ, జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ముందుకు వస్తున్నాయి.







**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** మార్కాపురం పట్టణంలోని బ్రాహ్మణులు ఈరోజు గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవనీయులు శ్రీ అన్నా రాంబాబు , శ్రీమతి దుర్గా కుమారి లకు వేద పండితులచే ఆశీర్వచనం చేయడం జరిగినది తదుపరి గౌరవనీయులు శ్రీ అన్న రాంబాబు , చే బ్రాహ్మణులను సత్కరించడం అయినది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ జిల్లా పెన్షనర్స్ విభాగపు జాయింట్ సెక్రటరీగా గోపాలుని శేషగిరిరావు, ఎంప్లాయిస్%డ% పెన్షన్ సెల్ వైసీపీ ఎగ్జిక్యూటివ్ నెంబరు వాలిచర్ల సాయి, మార్కాపురం పట్టణ వైసిపి ప్రధాన కార్యదర్శిగా కమలపురి శ్రీనివాసరావు,( చిప్స్ శ్రీను ) మరియు గోపాలుని హరిహర రావు గారు,వాలి చర్ల కేశవ గారు, ధూళిపాల మధుగారు, గోపాలుని శశి, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## గిన్నె వారి వివాహ వేడుకలో .. అంచూరి వెంకట్ రెడ్డి

## (పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షులు)



**పామూరు, నవంబర్ 7, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలో అంకాలమ్మ వీధి కి చెందిన గిన్నె మురళి కుమార్తె వివాహ వేడుకల్లో పామూరు మండలం ఉపాధ్యక్షులు యువ నాయకుడు అంచురి వెంకటరెడ్డి పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మాలపాటి వెంకటేశ్వర రెడ్డి, షేక్ చిన్న హజరత్, ఓగూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.




**క్రైమ్ కౌంటర్ న్యూస్ ... ప్రకాశం జిల్లా....** ఒంగోలు నగరంలోని ఎంపీ కార్యాలయం నందు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి , ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా సయ్యద్ సాదిక్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పార్లమెంట్ సభ్యులు , ని కలిసి ధన్యవాదాలు శారు. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి , సయ్యద్ సాదిక్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.....

